TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-182 పేజీలు:-4 సోమవారం 15-06-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## నౌకల కదలికలపై కఠిన చర్యలు

**ఇరాన్ నావికాదళం ఆడియో రికార్డింగ్ కలకలం!**



- హర్మూజ్ జలసంధిని పూర్తిగా మూసివేసినట్లు ఇరాన్ నావికాదళం రేడియో ప్రకటన
- హెచ్చరికలను ధిక్కరించి నౌకలు ప్రయాణిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఐఆర్‌జీసీ హెచ్చరిక
- వాణిజ్య నౌకలపై దాడికి వచ్చిన ఇరాన్ డ్రోన్లను అమెరికా సైన్యం కూల్చివేత
- ఇరాన్‌తో ఆదివారం శాంతి ఒప్పందం ముగిశాకే జలసంధి తెరుచుకుంటుందని ట్రంప్ వెల్లడి

అంతర్జాతీయ చమురు, సహజ వాయువుల రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. ఈ వ్యూహాత్మక జలసంధిని ఇరాన్ పూర్తిగా - మిగతా 2 లో

## మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడించింది రేవంత్ రెడ్డే



- ఆమెకు రాజ్యసభ సీటు రాకుండా బీజేపీతో రేవంత్ కుమ్మక్కయ్యారని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శలు
- ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని జోస్యం
- ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సొంత పార్టీ నేత, రాహుల్ గాంధీకి సన్నిహితురాలైన మీనాక్షి నటరాజన్‌కు - మిగతా 2 లో

## హైదరాబాద్ జంట జలాశయాలకు పెరిగిన వరద ప్రవాహం

- భారీ వర్షాలతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు తాజా ఇన్‌ఫ్లో
- ప్రస్తుతం 800 క్యూసెక్కుల నీరు జలాశయాల్లోకి వస్తున్నట్టు వెల్లడి
- మూసీ నది పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపిన జలమండలి అధికారులు



హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో శనివారం కురిసిన భారీ వర్షాలకు హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చే జంట జలాశయాలకు వరద ప్రవాహం పెరిగింది. ఉస్మాన్‌సాగర్ (గండిపేట), హిమాయత్‌సాగర్‌కు ఇన్‌ఫ్లో పెరగడంతో అధికారులు మూసీ నది పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల - మిగతా 2 లో

# సీఎం రేవంత్ రెడ్డి ఫస్టాఫ్
# పాలన అట్టర్ ఫ్లాప్

- కాంగ్రెస్‌పై మరోసారి నిప్పులు చెరిగిన కేటీఆర్.. ఏమన్నారంటే..?
- హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకున్న రేవంత్ వల్ల ప్రజలకు న్యాయం జరగదని కేటీఆర్ ఫైర్ అయ్యారు
- ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరి ప్రజా తీర్పును అవమానించారని ఎమ్మెల్యేల ఫిరాయింపులపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు
- త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని, మళ్లీ BRS అభ్యర్థే గెలుస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు




తెలంగాణ రాజకీయాలు చల్లని వర్షాకాలంలో కూడా హీట్ ను పుట్టిస్తున్నాయి. ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ ఇన్ చార్జ్ , కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు అభ్యర్థిత్వాన్ని ఎన్నికల కమిషన్ తిరస్కరించిన విషయం తెలిసిందే. దీనిపై తెలంగాణ రాజకీయాల్లో హాట్ హాట్ గా ఆరోపణలు, ప్రత్యారోపణలు జరుగుతున్నాయి. మీనాక్షి నటరాజన్ ను అసలు టార్గెట్ చేసుకుంది కాంగ్రెస్ కు చెందిన నేతలు అంటూ బీఆర్ఎస్ తీవ్రమైన ఆరోపణలు చేస్తుంది. దీనిపై కాంగ్రెస్ హైకమాండ్ కూడా సీరియస్ గా ఉంది. అసలు ఈ కేసు విషయంను బీజేపీకి చేరవేసింది ఎవరన్న దానిపై అంతర్గత విచారణ కొనసాగుతుంది.

## జులై 4 నుంచి అలీ ఖమేనీ అంత్యక్రియలు

**ఇరాన్ మీడియా అధికారిక ప్రకటన!**

- జులై 4-5 తేదీలలో టెహ్రాన్‌లోని ఇమామ్ ఖమేనీ ముసల్లాలో వీడ్కోలు సభలు
- ఫిబ్రవరి 28న జరిగిన అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి వైమానిక దాడుల్లో ఖమేనీ మృతి
- జులై 9న మషద్‌లో ఖమేనీ పార్థివ దేహానికి అంతిమ సంస్కారాలు



ఇరాన్ దేశాన్ని సుదీర్ఘ కాలం పాటు పరిపాలించిన మాజీ సుప్రీం లీడర్ అయాతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల అధికారిక షెడ్యూల్ ఖరారైంది. వచ్చే నెల (జులై) 4వ తేదీ నుంచి రాజధాని టెహ్రాన్‌లో ఈ అంత్యక్రియల ప్రక్రియ ప్రారంభం కానుందని ఇరాన్ ప్రభుత్వ అధికారిక మీడియా ఆదివారం వెల్లడించింది. ఖమేనీ సంస్మరణ బాధ్యతలను- మిగతా 2 లో

## భారతీయ నావికుల మృతి

**ఈ బలహీన ప్రధాని దేశాన్ని కాపాడలేరంటూ రాహుల్ గాంధీ ఫైర్**



- హర్మూజ్ జలసంధిలో భారత నావికుల మృతిపై మోదీ సర్కార్‌ను నిలదీసిన రాహుల్ గాంధీ
- అమెరికాకు ప్రభుత్వం దాసోహం అంటోందని తీవ్ర విమర్శలు
- భారతీయుల మృతి పట్ల అమెరికాలో పశ్చాత్తాపం లేదని ఆవేదన
- ఈ ఘటనపై అమెరికా బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్
- ప్రభుత్వ స్పందన బలహీనంగా ఉందని విపక్షాల ఆరోపణ

హర్మూజ్ జలసంధిలో అమెరికా సైనిక దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై - మిగతా 2 లో

## బెంగాల్ టీఎంసీలో ముదిరిన సంక్షోభం.. మమతకు లీగల్ నోటీసు



- టీఎంసీలో తీవ్రమైన అసమ్మతి సెగలు
- మమతా బెనర్జీకి రెబల్ ఎంపీ కుమారుడి లీగల్ నోటీసు
- ఇద్దరు రెబల్ ఎంపీలను పార్టీ పదవుల నుంచి తొలగించిన అధిష్ఠానం
- పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నేత మానస్ భూనియా
- ఎన్డీఏలో చేరేందుకు సిద్ధమైన టీఎంసీ రెబల్ ఎంపీలు

పశ్చిమ బెంగాల్‌లోని ప్రతిపక్ష తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో అంతర్గత సంక్షోభం - మిగతా 2 లో

## జీ7లో మోదీ-ట్రంప్ భేటీ భారత్‌కు భారీ లాభాలు తెచ్చే ఒప్పందం రానుందా?

- ప్రపంచ దృష్టి ఇప్పుడు ఫ్రాన్స్‌లో జరగనున్న జీ7 శిఖరాగ్ర సమావేశాలపై నిలిచింది
- ఈ సమావేశాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ముఖాముఖి భేటీ కానుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది.
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, పెట్టుబడులు, వ్యూహాత్మక భాగస్వామ్యం వంటి కీలక అంశాలు




అంతర్జాతీయ రాజకీయ ముఖచిత్రంపై మరో కీలక పరిణామానికి రంగం సిద్ధమైంది. అగ్రరాజ్యం అమెరికా, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశం మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. తూర్పు ఫ్రాన్స్‌లోని సుందర నగరమైన 'ఎవియాన్-లెస్-బైన్స్' వేదికగా జూన్ 16, 17 తేదీలలో జరగనున్న ప్రతిష్ఠాత్మక ఈ చర్చల్లో ప్రధానంగా ఉండే అవకాశం కనిపిస్తోంది

## మరావతి పనులు ఆగలేదు జోరుగా సాగుతున్నాయి



- అమరావతి రాజధాని పనులు శరవేగంగా జరుగుతున్నాయన్న మంత్రి
- పనులపై జరుగుతున్న విష ప్రచారాన్ని ఆపాలని హితవు
- వర్షం వస్తే పనులు ఆగిపోతాయన్న వార్తలను ఖండించిన లోకేశ్

పనుల పురోగతిని చూపిస్తూ 'ఎక్స్' వేదికగా వీడియో విడుదల ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో - మిగతా 2 లో

# సింగపూర్‌లో చంద్రబాబుకు ఘనస్వాగతం పలికిన తెలుగు ప్రజలు

- రెండు రోజుల పర్యటన కోసం సింగపూర్ చేరుకున్న సీఎం చంద్రబాబు
- ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన తెలుగు ఎన్‌ఆర్‌ఐలు
- కుటుంబాలతో తరలివచ్చి అభిమానం చాటుకున్న ప్రవాసులు
- అందరినీ ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగిన చంద్రబాబు
- తెలుగు ప్రజలు చూపిన ప్రేమ ఎంతో ఆనందాన్నిచ్చిందని వెల్లడి




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల (జూన్ 15, 16) పర్యటన నిమిత్తం సింగపూర్ చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి తెలుగు ప్రజలు, ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు) ఆయనకు

## మా ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేశారు

**కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం**



- సోషల్ మీడియాలో కనిపించని వైసీపీ అధికారిక ఫేస్‌బుక్ పేజీ
- చంద్రబాబు ప్రభుత్వంపై జగన్ తీవ్ర ఆరోపణలు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే ఈ చర్యలన్న జగన్
- పేజీని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్

న్యాయపరంగా పోరాడతామని స్పష్టీకరణ

వైసీపీ అధినేత జగన్ ఏపీ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పార్టీ - మిగతా 2 లో

## ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుసంపన్న పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది




**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి, జూన్ 14:** 12 సంవత్సరాల మోదీ పాలన లో రైల్వే వ్యవస్థలో కీలక మార్పులు వచ్చాయని , కొత్త లైన్ల నిర్మాణం, రైల్వే స్టేషన్ ల అభివృద్ధి పనులు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి...చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, 2014 లో 258 కోట్లు ఉన్న రైల్వే బడ్జెట్ 5,336 కోట్లకు పెరిగిందని, తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నారని, హఫీజ్ పేట్,హైటెక్ సిటీ స్టేషన్లు 80 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత కేంద్ర ప్రభుత్వానిది, మోదీ ది అని కొనియాడిన ... శ్రీనివాసరెడ్డి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు బీజేపీ, రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ప్రధాని మోదీ సుసంపన్న పాలన 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ ను సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మరియు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 సంవత్సరాల మోదీ పాలన విశ్వాసం - అభివృద్ధి - ప్రజా సంక్షేమం ధ్యేయంగా 4,399 రోజులు, 1,05,576 గంటలు వికసిత్ భారత్ వైపు లక్ష్యం గా పనిచేశారన్నారు, రైల్వే బడ్జెట్ 258 కోట్లు ఉంటే ఇప్పుడు 5336 కోట్లు కేటాయించారని , అమృత్ స్టేషన్లు గా 40 రైల్వే స్టేషన్ లు అభివృద్ధి, శేరిలింగంపల్లి లో హఫీజ్ పేట్, హైటెక్ సిటీ రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేయడం చాలా మంచి విషయమని, మన తెలంగాణ రాష్ట్రంలో అనేక కొత్త లైన్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇవేకాక 1719 కిలోమీటర్ల జాతీయ రహదారులు, 38,927 కోట్లతో అభివృద్ధి, 62000 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారన్నారు, ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినవే అని గుర్తు చేశారు, కోవిడ్ సమయంలో 99 దేశాలకు వ్యాక్సిన్లు పంపిణీ, జీ-20 సదస్సును విజయవంతంగా నిర్వహణ,గత 12 ఏళ్లలో రూ.70 లక్షల కోట్లకు పైగా విదేశీ పెట్టుబడులు తెచ్చిన ఘనత మోదీ గారిది, సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ ద్వారా దేశ భద్రతపై రాజీపడలేదని, స్వచ్ఛ భారత్ తో శుభ్రత, ఫిట్ ఇండియా తో ఆరోగ్యం పై అవగాహన ,వోకల్ ఫర్ లోకల్, ఆత్మనిర్భర్ భారత్ ద్వారా స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహమిస్తున్నారని, రోజుకు 34 కిలోమీటర్ల రహదారులు నిర్మాణం,చీనాబ్ బ్రిడ్జ్, అటల్ టన్నెల్, పంబన్ బ్రిడ్జ్ వంటి అద్భుత ప్రాజెక్టులు, 164 కి పై వందే భారత్ రైళ్లు వచ్చాయని, విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 164కు పెరిగాయని, స్టార్టప్ ఇండియా ద్వారా 2.06 లక్షల స్టార్టప్స్, 120 యూనికార్న్లు యూపీఐ, డిజిటల్ లావాదేవీలు 12,000 రెట్లు పెరుగుదల,మౌలిక సదుపాయాల వ్యయం రూ.2 లక్షల కోట్ల నుంచి రూ.12.2 లక్షల కోట్లకు, ఈ 12 ఏళ్లలో దేశం మారింది. ప్రపంచంలో భారత్ గౌరవం పెరిగింది. రైతు, పేద, మహిళ, యువత జీవితాల్లో మార్పు వచ్చిందని , ఇలా ఎన్నో సంక్షేమ పథకాల తో, సంస్కరణలతో, అభివృద్ధి చేస్తున్న ఘనత బిజెపి కేంద్ర ప్రభుత్వానిది, మోదీ ,.తెలంగాణలో కూడా అదే అభివృద్ధి వేగం రావాలంటే డబుల్ ఇంజిన్ రావాలన్నారు,ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, కేశవులు, అనిల్ గౌడ్, రామరాజు, కాంచన కృష్ణ, పద్మ, జితేందర్ ,మహేష్ యాదవ్,మని భూషణ్, మాణిక్ రావు,రాజు శెట్టి, దుర్గాప్రసాద్, గణేష్, శ్రీనివాస్, అశోక్, మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పీ.జీ. కళాశాల, డిగ్రీ ప్రభుత్వ కళాశాల భూముల వివరాలను ప్రజలకు తెలియజేయాలి

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ డిమాండ్...




**జూన్ 14 నిజం న్యూస్:** నిర్మల్ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ పి.జీ. కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన ప్రభుత్వ భూములు వెంటనే ప్రభుత్వము ప్రత్యేక చొరవ తీసుకొని, అధికారులు సర్వే చేసి, గతంలో ప్రభుత్వ భూములు ఏ మేరకు ఉన్నాయి, ప్రస్తుతము కళాశాల భూములు ఏ మేరకు ఉన్నాయో నిర్మల్ పట్టణంతోపాటు జిల్లా ప్రజలకు, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, జిల్లా ప్రజలకు తెలియజేయవలసిన అవసరం అధికారులపై ఉందని నిర్మల్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ రెండు కళాశాలలో అత్యధికంగా బీసీ విద్యార్థులే చదువుకునే విద్యాలయాలుగా జిల్లాతో పాటు, చుట్టుపక్కల జిల్లా ప్రజలకు తెలిసిన విషయమే అన్నారు. ఈసారి విద్యా సంవత్సరంలో నిర్మల్ లో ఉన్నటువంటి పీ.జీ. కళాశాలను పునరుద్ధరించి ఓ బి సి విద్యార్థులకు ఉపయోగపడేలా చూడాలని, పీజీ కళాశాలను తిరిగి పునరుద్ధరిస్తే కళాశాల భూములు ఏ మేరకు కబ్జాకు గురయ్యాయి, ఏ మేరకు ప్రభుత్వం భూములు నెలకొని ఉన్నాయో తెలుస్తుందన్నారు. ఒకవేళ ప్రభుత్వ కళాశాలల భూములు కబ్జాకు గురైతే వాటిని తిరిగి ప్రభుత్వం సాధనం చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ కోరారు. అవసరమైతే రెండు ప్రభుత్వ కళాశాల భూముల విషయమై, మరోసారి యూనివర్సిటీ అధికారులతో పాటు, జిల్లా కలెక్టర్కు, బీసీ కమిషన్కు వినతి పత్రం అందజేస్తామన్నారు. నిర్మల్ పట్టణంలో గతంలో ఉన్నటువంటి పీజీ కళాశాల తరగతులు ఇక్కడ కొనసాగకపోవడంతో, అటు బీసీ విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, అంతేకాకుండా ప్రభుత్వ కళాశాల భూములు అన్యకాంతం అయ్యే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై కాకతీయ యూనివర్సిటీ అధికారులతో పాటు, కలెక్టర్కు, బీసీ కమిషన్కు వినపత్రాలు అందజేయడమే కాకుండా, కళాశాలలు తెరిచే విధంగా, భూములు కాపాడుకునే విధంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను తీవ్ర తరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్మిక అధ్యక్షులు మరకంటి జీవన్, జిల్లా కో కన్వీనర్ కొత్తూరు కిషన్, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా చదువు



**మునుగోడు జూన్ 14 నిజం న్యూస్:** నారాయణపురం మండలం అల్లందేవిచెరువు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కనకసేన ఆధ్వర్యంలో పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ... గతంలో గ్రామ పాఠశాలలో ఒకే గది, ఒకే ఉపాధ్యాయుడు మాత్రమే ఉండటంతో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపడానికి ఆసక్తి చూపేవారు కాదని గుర్తు చేశారు. అయితే గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ విజ్ఞప్తి మేరకు ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఈఎల్వి భాస్కర్ సహకారంతో నేడు గ్రామంలో ఆధునిక వసతులతో కూడి న నూతన పాఠశాల భవనం నిర్మాణం జరుగుతుండటం గ్రామ ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ఈఎల్వి భాస్కర్ కి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పలు హామీలు ఇస్తూ జిల్లా కలెక్టర్ సహకారంతో ఉత్తమ ఉపాధ్యాయులను అందించేలా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు విద్యా వాలంటీర్లను నియమిస్తామని, పాఠశాల సమయం అనంతరం ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఉచిత ట్యూషన్ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. ప్రైవేట్ పాఠ శాల ల్లో అమలు చేస్తున్న ఉత్తమ బోధనా విధానాలను ప్రభుత్వ పాఠశా లలో కూడా అమలు చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు స్పందిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సుర్వి అలివేలు, ఉప సర్పంచ్ ముక్కర్ల కవిత స్వామి యాదవ్, వార్డు సభ్యులు వంటల సువర్ణ గణేష్ యాదవ్,అంతటి సురేష్ గౌడ్, సుర్వి సురేష్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు గుండు లింగస్వామి గౌడ్, సుర్వి శివశంకర్ గౌడ్, సుర్వి చిన్న గౌడ్, గుండు రాజు గౌడ్, సుర్వి అశోక్ గౌడ్, వంటల లింగస్వామి యాదవ్, గుండు సుధాకర్ గౌడ్, ఏర్పుల యాదయ్య, ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, ఏర్పుల పరమేష్ జెనిగల రాజు యాదవ్, గ్రామ పెద్దలు సుర్వి పరమేష్ గౌడ్, సుర్వి యాదయ్య గౌడ్, సుర్వి వెంకటేష్ గౌడ్, ఏర్పుల రాములు, ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నిజం న్యూస్ పటాన్ చెరు, జూన్ 14:** పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, పటాన్చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ శివానంద్, బీరంగూడ దేవాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది ఎల్ఓసి ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన అందజేసిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 14:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 290 డివిజన్ ( సుభాష్ నగర్) ఎస్ ఆర్ నాయక్ నగర్ కి చెందిన వేంకట మని కుమార్ అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంగా వారికి మూడు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి కాపీ నీ ఆదివారం వారి కుటుంబ సభ్యులకు స్థానిక మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అందజేశారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి సెక్రెటరీ, మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్, ప్రభాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సాంబశివరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## 121 సార్లు రక్తదానం, ఘనంగా సన్మానం,లింగాల రవికుమార్ రక్తదాత.. అభినందనీయం




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 14:** అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా దిశ లా ఫర్మ్ ఆధ్వర్యంలో రక్తదాతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి ఫేమస్ ఉడిపి టిఫిన్స్ అధినేత లింగాల రవికుమార్‌ను, ఆయన సతీమణి వడ్డే శాంతి మహేశ్వరిని హైకోర్టు ప్రముఖ న్యాయవాది నాగేశ్వర్ రావు పూజారి సత్కరించి అభినందించారు. ఇప్పటి వరకు 121 సార్లు రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా రక్తదాత రవికుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమే అన్నారు. తాను ప్రతీ 3 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తానని చెప్పారు. రక్తదానం చేయడం వల్ల నీరసం వస్తుందని కొందరు అపోహపడతారని, అలాంటిది ఏమీ ఉండదని వెల్లడించారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాతల దినోత్సవం సందర్భంగా లభించిన ఈ గుర్తింపు తమకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా రక్తదాన సేవలను కొనసాగిస్తామని దంపతులు రవికుమార్, శాంతి మహేశ్వరి తెలియజేశారు.

## దాయరగూడ బస్తీలో అక్బర్ తవక్కల్ మటన్ చికెన్ షాప్ ప్రారంభం



**కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 14:** కూకట్పల్లి నియోజకవర్గం, దాయరగూడ బస్తీ: స్థానిక ప్రజలకు నాణ్యమైన మటన్ మరియు చికెన్ ఉత్పత్తులను అందించాలనే లక్ష్యంతో ఎమ్‌డీ అక్బర్ తవక్కల్ మటన్ & చికెన్ షాప్ నేడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో అక్బర్‌తో పాటు ఆయన స్నేహితులు వెంకటేశ్వరరావు, చాంద్ బాషా, నాగరాజ్, సురేష్, హరిబాబు పాల్గొని షాప్‌ను ప్రారంభించారు. అక్బర్ గత కొన్ని సంవత్సరాలుగా మాంసం వ్యాపార రంగంలో అనుభవం కలిగి ఉండి, వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకున్నారు. అదే అనుభవంతో దాయరగూడ బస్తీలో నూతనంగా ఈ మటన్ & చికెన్ షాప్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన మటన్, చికెన్ సరసమైన ధరలకు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. కార్యక్రమానికి హాజరైన స్నేహితులు వెంకటేశ్వరరావు, చాంద్ బాషా, నాగరాజ్, సురేష్, హరిబాబు అక్బర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్థానికులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు పాల్గొని నూతన షాప్ ప్రారంభోత్సవాన్ని అభినందించారు.

## మాక్లూర్ మండల నూతన ఎస్సై ను సన్మానించిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు



**భీంగల్ మండల జూన్ 14 నిజం న్యూస్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం లోని మాక్లూరు మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనిల్ రెడ్డిని, ఆదివారం రోజున ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలు కప్పి, సన్మానించి అభినందనలు తెలియజేశారు. స్థానిక ప్రజలు పోలీస్ స్టేషన్ వచ్చే వారి సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రేమ్ కుమార్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు రమేష్, మండల అధ్యక్షులు కిసాన్ మహారాజ్ లు కోరారు.

## మాక్లూర్ మండల నూతన ఎస్సై ను సన్మానించిన, మండల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు





**ఆర్మూర్ మండల జూన్ 14 నిజం న్యూస్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం లోని మాక్లూరు మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనిల్ రెడ్డిని, ఆదివారం రోజున మండలంలోని రామచంద్ర పల్లి గ్రామ సర్పంచ్ తోగర్ల భూషణ్, డీకంపల్లి సర్పంచ్ మచ్చర్ల చిన్నయ్య, కన్నడ సర్పంచ్ గంగుల సుస్మిత ప్రణయ్ తేజ్, చిన్నాపూర్ గ్రామ సర్పంచ్ పుప్పల చిన్న, రామచంద్ర పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ నూతన ఎస్సై మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాలలు వేసి, శాలువలు కప్పి, సన్మానించి అభినందనలు తెలియజేశారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజల సమస్యలను పరిష్కరించి, ప్రజల ఆధార అభిమానాలు పొందాలని, తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని మండల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అనిల్ రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ శాఖ నిబంధనల మేరకు గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తానని, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్సై అనిల్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉన్నత అర్హతలు కలిగిన వారికే డిప్యూటీ డీఈఓ పోస్టులు అందించాలి

### ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు. బైరాపూర్ రవీందర్ గౌడ్ వెల్లడి..



**జూన్ 14 నిజం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం టీ.జీ.పీ.ఎస్సీ,ద్వారా భర్తీ చేయనున్న డిప్యూటీ డీఈఓ విద్యాశాఖ అధికారి పోస్టులకు కేవలం డిగ్రీ,పీజీ అర్హతలను మాత్రమే నిర్దేశించడం సరైన విధానం కాదని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బైదాపూర్ రవీందర్ గౌడ్ వెల్లడించారు. ఆదివారం రోజున ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, విద్యారంగానికి సంబంధించిన ఈ కీలక పోస్టులను బీఈడీ,పీ.ఏచ్. డీ. వంటి ఉన్నత విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రస్తుత విద్యా వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా, ఉపాధ్యాయ శిక్షణ అనుభవం కలిగిన వారిని, పర్యవేక్షణ అధికారులుగా నియమిస్తేనే విద్యారంగంలో నాణ్యత పెరుగుతుందని ఆయన తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా బీఈఎడ్,ఎంఈడీ పూర్తి చేసిన వేలాది మంది అభ్యర్థులు ఉన్నపటికి, వారికి అవకాశం లేకపోవడం ఇది చాలా అన్యాయంఅని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ పునః సమీక్షించి, తగిన మార్పులు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వని కోరారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఉమ్మడి మానాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మానాల మోహన్ రెడ్డి, జువడి నర్సింగ్ రావులు వెల్లడి...



**భీమ్గల్ మండల జూన్ 14 నిజం న్యూస్:** రుద్రంగి మండలంలోని ఉమ్మడి మానాల గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల, నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ అధ్యక్షులు జువడి నర్సింగ్ రావు లు ఆదివారం రోజున విచ్చేసి ప్రసంగించారు. ఈ రెండు వందల సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు పథకాలు, ఇందిరమ్మ ఇల్లు పథకం, గృహజ్యోతి పథకం, ఉచిత బస్సు ప్రయాణం పథకం, రైతులకు సన్నా వడ్ల బోనస్, రైతుబంధు, రైతు భరోసా, 500 కే గ్యాస్ సిలిండర్,అర్హులందరికీ రేషన్ కార్డులు ఈ విధంగా ఒకొకటిగా ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రజల్లోకి ఈ పథకాల అమలును తీసుకెళ్లాల్సిందిగా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన సెక్రటరీ జలపతి, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ గంగ నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, లక్ష్మణ్ నాయక్, భీంగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జేజె నర్సయ్య, భీంగల్ మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నారాయణ, వివిధ గ్రామాలకు సంబంధించిన సర్పంచులు, ఉప సర్పంచ్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## సెట్పల్లి, ధర్మోరా పెద్దవాగులపై చిత ఫోర్స్ బృందం దాడులు

### 9 అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత...

### మోర్తాడ్ పోలీస్ స్టేషన్ లో అప్పగింత...





**కమ్మర్పల్లి మండల జూన్ 14 నిజం న్యూస్:** నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రత్యేకంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ ఇసుక, మొరం, మట్టి, పలు అక్రమ వ్యాపారాలనియంత్రణకై ఏర్పాటు చేసిన చిత ఫోర్స్ బృందం ఆదివారం ఉదయం నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని శెట్టిపల్లి, ధర్మోరా గ్రామాల శివారులో గల పెద్దవాగు ప్రాంతంలో దాడులు నిర్వహించి అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు, పట్టుకున్న ట్రాక్టర్లను మోర్తాడ్ పోలీసులకు అప్పగించినట్లు మోర్తాడ్ మండల ఎస్సై, బి. రాము తెలిపారు. విశ్వాస నియ సమాచారం మేరకు చిత ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి రెండు గ్రామాలలో గల పెద్ద వాగుల నుండి అక్రమ ఇసుక కొనసాగిస్తున్న 9 ట్రాక్టర్లను పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు మోర్తాడ్ ఎస్సై, బి. రాము తెలిపారు.

## అల్వాల్‌లో విషాదం.. విద్యుత్ షాక్‌తో తండ్రీకూతుళ్ల మృతి




**"అనంతజనశక్తి నిజం న్యూస్ హైదరాబాద్, జూన్ 14:** హైదరాబాద్‌లోని ఆల్వాల్ శ్రీ శ్రీ ప్రాంతంలో విషాద ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ షాక్‌కు గురై తండ్రి సందీప్, కూతురు రితిక మృతిచెందారు. స్థానికుల సమాచారం మేరకు, భారీ వర్షాల కారణంగా ఓ చెట్టు కొమ్మ విరిగి వారి కారుపై పడింది. అనంతరం ఆ చెట్టు కొమ్మలను తొలగించే ప్రయత్నంలో ప్రమాదవశాత్తూ విద్యుత్ వైర్లు తగిలాయి. దీంతో సందీప్, రితిక తీవ్రంగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, స్థానికులు విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భారీ వర్షాల సమయంలో విద్యుత్ తీగలు, చెట్లు, విరిగిన కొమ్మల సమీపంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# కొన్నిసార్లు విన్ అవుతాం.. కొన్నిసార్లు ఫెయిలవుతాం.. రష్మిక స్టన్నింగ్ స్పీచ్



ఈ విద్యా పురస్కారాల వేడుకలో రష్మిక మాట్లాడుతూ.. జీవితం అనేది ఒక నిరంతర ప్రయాణమని, ఇందులో ఎప్పుడూ ఒకేలాంటి ఫలితాలు రావని పేర్కొన్నారు.

జీవితంలో కొన్నిసార్లు విన్ అవుతాం.. కొన్నిసార్లు ఫెయిలవుతాం.. కానీ ప్రతిసారీ నేర్చుకుంటాం. మీ జీవితాలలో మీరు కూడా నేర్చుకుని ఎదగాలి--ని ఆకాంక్షించారు రష్మిక మందన్న. -ది దేవరకొండ ఫౌండేషన్- ఆధ్వర్యంలో అచ్చంపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నేషనల్ క్రష్, స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి ఎంతో స్ఫూర్తిదాయకమైన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. చదువుతో పాటు జీవితంలో ఎదురయ్యే గెలుపోటములను ఎలా స్వీకరించాలో తనదైన శైలిలో వివరిస్తూ విద్యార్థుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. ఈ విద్యా పురస్కారాల వేడుకలో రష్మిక మాట్లాడుతూ.. జీవితం అనేది ఒక నిరంతర ప్రయాణమని, ఇందులో ఎప్పుడూ ఒకేలాంటి ఫలితాలు రావని పేర్కొన్నారు. జీవితంలో మనం చేసే ప్రతి ప్రయత్నంలోనూ కొన్నిసార్లు విజయం సాధిస్తాం.. మరికొన్నిసార్లు ఓటమిని చవిచూస్తాం ... కానీ గెలిచినా, ఓడినా ఏమాత్రం కుంగిపోకుండా ముందడుగు వేయడం చాలా ముఖ్యం అని విద్యార్థులకు హితవు పలికారు. గెలుపోటములు అనేవి తాత్కాలికమేనని.. నిరంతర శ్రమ మాత్రమే మనల్ని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించే క్రమంలో ఎలాంటి ఆటంకాలు ఎదురైనా వెనకడుగు వేయకూడదని రష్మిక సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ... ఎన్నో సవాళ్లను దాటుకుని ఈ రోజు మెరిట్ స్కాలర్‌షిప్‌లు సాధించిన 180 మంది విద్యార్థులను రష్మిక పేరుపేరునా అభినందించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించడానికి ఇలాంటి వేదికను అందించిన -ది దేవరకొండ ఫౌండేషన్- ప్రయత్నాన్ని మనస్ఫూర్తిగా కొనియాడారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విరోష్ ఈ వేదికపై విద్యార్థుల విజయాల వెనుక వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని రష్మిక గుర్తుచేశారు. ఈ రోజు పురస్కారాలు అందుకున్న పిల్లలు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తమ తల్లిదండ్రులకు.. గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జీవితంలో ఏ రోజూ నేర్చుకోవడం ఆపకూడదని, ప్రతి ఫెయిల్యూర్ నుంచి ఒక కొత్త పాఠం నేర్చుకుని ముందుకు సాగాలని రష్మిక మందన్న పిలుపునిచ్చారు.



## గతంలో మెగాస్టార్ చిరంజీవి సైతం 'శ్రీ మంజునాథ' సినిమాలో శివుడిగా అద్భుతంగా నటించి మెప్పించారు.

# శివుడి పాత్రలకు ఆయన మాత్రమే సెట్ అవుతారా? నెట్టింట కొత్త చర్చ!



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సినిమాలో శివుడి పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ ఏకంగా రూ. 6 కోట్లు తీసుకున్నట్లు టాలీవుడ్‌లో గట్టి ప్రచారం సాగుతోంది. అయితే ఈ పాత్రకు అంత పెద్ద స్టార్ కంటే, బుల్లితెరపై శివుడిగా జీవించిన మోహిత్ రైనా అయితేనే వంద శాతం పర్ఫెక్ట్ గా సూట్ అయ్యేవాడంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. ఎన్ని కోట్లు పెట్టి పెద్ద స్టార్లను తెచ్చినా, శివుడు అనగానే అందరికీ గుర్తొచ్చేది మోహిత్ రైనా మాత్రమేనని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఆ వివరాలు చూద్దాం.. 'మహాదేవ్'గా గుండెల్లో నిలిచిన నటుడు: హిందీ సీరియల్ 'దేవోన్ కే దేవ్... మహాదేవ్' లో శివుడిగా నటించిన మోహిత్ రైనాను ఎవరూ అంత సులభంగా మర్చిపోలేరు. ఆయన ఆహార్యం, ఆ గంభీరమైన కటౌట్, భక్తిభావం ఉట్టిపడే ముఖ కవళికలు ఆ పాత్రకు అక్షరాలా సరిపోయాయి. ఇక ఆ సీరియల్ ఎంత పెద్ద సక్సెస్ అయిందో, శివుడిగా మోహిత్ రైనాకు అంతకంటే పెద్ద పేరు వచ్చింది. చిరంజీవి కంటే కూడా అతనే బెస్ట్ అంటున్న ఫ్యాన్స్: గతంలో మెగాస్టార్ చిరంజీవి సైతం 'శ్రీ మంజునాథ' సినిమాలో శివుడిగా అద్భుతంగా నటించి మెప్పించారు. ఆ పాత్ర కూడా జనాలకు బాగా నచ్చింది. అయితే, కొంతమంది ప్రేక్షకులకు మాత్రం శివుడు అనగానే అందరికంటే ముందే గుర్తొచ్చేది ఓన్లీ మోహిత్ రైనా మాత్రమే. ఇక అంతలా ఆయన తన నటనతో, రూపంతో ప్రజల మనసుల్లో గాఢమైన ముద్ర వేశారు. స్టార్ల కంటే క్యారెక్టరే ముఖ్యం: కేవలం క్రేజ్ కోసం, మార్కెట్ కోసం కోట్ల రూపాయలు గుమ్మరించి పెద్ద స్టార్లను పెట్టడం కంటే.. పాత్రకు న్యాయం చేసే నటులను ఎంచుకుంటే సినిమా రేంజ్ వేరేలా ఉంటుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అక్షయ్ కుమార్ లాంటి పెద్ద స్టార్ కంటే, శివుడి గెటప్‌లో పర్ఫెక్ట్‌గా ఒదిగిపోయే మోహిత్ రైనా లాంటి చిన్న నటుడు 'కన్నప్ప'కు మరింత ప్లస్ అయ్యేవాడనేది ఫ్యాన్స్ అభిప్రాయం. సోషల్ మీడియాలో నెటిజన్ల డిమాండ్ ప్రస్తుతం సోషల్ మీడియా వ్యాప్తంగా ఇదే అంశంపై పెద్ద చర్చ నడుస్తోంది. గ్రాఫిక్స్, భారీ రెమ్యునరేషన్ల కంటే ఆ క్యారెక్టర్‌లో ఉండే పవిత్రత, గాంభీర్యం ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వాలని నెటిజన్లు కోరుకుంటున్నారు. అందుకే అక్షయ్ కంటే మోహిత్ రైనా శివుడిగా వచ్చుంటే థియేటర్లలో పూనకాలు ఖాయమని ఫ్యాన్స్ గట్టిగా చెప్తున్నారు. సినిమాలో ఏ పాత్రకైనా నటుడి స్టార్ డమ్ కంటే ఆ రూపం, హావభావాలు కుదరడం చాలా ముఖ్యం. మరి ప్రేక్షకులు కోరుకుంటున్నట్లుగా రాబోయే రోజుల్లో అయినా మన మేకర్స్ స్టార్ల వెనుక పరిగెత్తడం ఆపి, పాత్రలకు సరిపోయే అసలైన నటులకు ఇలాంటి ఐకానిక్ రోల్స్ ఇస్తారో లేదో చూడాలి.

# అరుదైన రత్నం నువ్వే .. శ్రీలీలపై మిహికా బజాజ్



## ఎమోషనల్ పోస్ట్ వైరల్!

టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా మొత్తం శుభాకాంక్షలతో మార్మోగుతోంది. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు ఆమెకు బర్త్‌డే విషెస్ చెబుతుండగా, హీరో రానా దగ్గుబాటి సతీమణి మిహికా బజాజ్ చేసిన ప్రత్యేక పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. శ్రీలీలను తన "ఫేవరెట్ గర్ల్" అంటూ సంబోధించిన మిహికా, ఆమె వ్యక్తిత్వం, కష్టపడే తత్వం, మంచితనంపై ప్రశంసల వర్షం కురిపించారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో శ్రీలీలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిహికా, ఆమెను కేవలం విజయవంతమైన నటిగానే కాకుండా గొప్ప మనసున్న వ్యక్తిగా అభివర్ణించారు. ప్రతి రోజూ నీ చుట్టూ ఉన్నవారికి నువ్వు స్ఫూర్తిగా నిలుస్తావు. నీ కష్టపడే తత్వం, పని పట్ల అంకితభావం అందరికీ తెలిసిన విషయమే. కానీ నీలోని దయ, కరుణ, నిస్వార్థమైన ప్రేమ నిన్ను మరింత ప్రత్యేకంగా నిలబెడతాయి అంటూ మిహికా భావోద్వేగంగా రాసుకొచ్చారు. అంతేకాకుండా శ్రీలీలను అరుదైన రత్నం గా అభివర్ణిస్తూ, ఆమె లాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారని పేర్కొన్నారు. శ్రీలీల ఎనర్జీ లెవెల్స్‌పై కూడా మిహికా ప్రశంసలు కురిపించారు. ఆమె నిరంతరం పనిచేసే తీరు, అలసట తెలియని ఉత్సాహం నిజంగా సూపర్ హ్యూమన్ కెపాసిటీలా ఉంటుందని అన్నారు. మేము నిన్ను చంద్రుడి వరకు ప్రేమించి మళ్లీ తిరిగి వచ్చేంతగా ప్రేమిస్తున్నాం" అంటూ తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, శ్రీలీల-మిహికాల మధ్య ఉన్న సన్నిహిత బంధంపై నెటిజన్లు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం శ్రీలీల సౌత్ ఇండియన్ సినీ పరిశ్రమలో అత్యంత బిజీ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతున్నారు. తన డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్, నటనతో తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ల జాబితాలో చోటు సంపాదించుకున్నారు. తెలుగులో వరుస భారీ చిత్రాలతో అలరించిన శ్రీలీల, ఇప్పుడు తమిళ చిత్రసీమలో కూడా అవకాశాలు అందుకుంటున్నారు. ప్రముఖ హీరో ధనుష్ సరసన తెరకెక్కుతున్న

# 'వారణాసి' కంటెంట్‌పై అభ్యంతరం...!

వారణాసి సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. సినిమా విడుదలకు కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యింది. సరిగ్గా ఏడాదికి సినిమా విడుదల చేయబోతున్నట్లుగా ఆమధ్య ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు.

సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులతో పాటు, పాన్ ఇండియా సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'వారణాసి'. టాలీవుడ్ జక్కన్న రాజమౌళి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. గత రెండేళ్లుగా ఈ సినిమా కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి అదిగో, ఇదుగో అంటూ ఏదో ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంది. ఇక వారణాసి సినిమా అఫిషియల్ సోషల్ మీడియా పేజీలను లక్షలాది మంది ఫాలో అవుతూ అప్‌డేట్స్ తెలుసుకుంటున్నారు. సినిమాకు సంబంధించిన పుకార్లు, ఇతర విషయాల గురించి ఎప్పటికప్పుడు క్లారిటీ ఇవ్వడం ద్వారా వారణాసి టీం ఫ్యాన్స్‌లో గందరగోళం లేకుండా చేస్తూ వస్తున్నారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో వారణాసి ఫాలోవర్స్ సంఖ్య భారీగా ఉంటుంది. అలాంటి ఇన్‌స్టా వారణాసి పేజీ ఇప్పుడు కనిపించక పోవడం చర్చనీయాంశం అయ్యింది. ఇన్‌స్టాగ్రామ్‌లో వారణాసి సినిమా... సాధారణంగా ఇన్‌స్టాగ్రామ్‌లో అకౌంట్స్ డిలీట్ కావడం, అకౌంట్స్ సస్పెండ్ కావడం అనేది కామన్ విషయం. కానీ సెలబ్రిటీల అకౌంట్స్, సినిమాలకు సంబంధించిన అఫిషియల్ అకౌంట్స్ సస్పెండ్ కావడం అనేది చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ వరల్డ్ మూవీ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ సస్పెండ్ కావడం షాకింగ్‌గా ఉంది. వారణాసి టీం ఇప్పటికే అకౌంట్‌ను రికవరీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అసలు అకౌంట్ ఎందుకు సస్పెండ్ అయ్యింది అనే విషయాన్ని తెలుసుకునేందుకు మెటా టీంతో వారణాసి టీం మెంబర్స్ చర్చలు జరుపుతున్నారనే సమాచారం అందుతోంది. అయితే వారణాసి టీం మెంబర్స్ షేర్ చేసిన కంటెంట్ విషయంలో అభ్యంతరాలు ఉండటం వల్లే అకౌంట్ ఏకంగా సస్పెండ్ అయ్యి ఉంటుందని చాలా మంది సోషల్ మీడియా విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




మహేష్ బాబు, రాజమౌళి కాంబో... వారణాసి సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. సినిమా విడుదలకు కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యింది. సరిగ్గా ఏడాదికి సినిమా విడుదల చేయబోతున్నట్లుగా ఆమధ్య ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. సినిమాకు సంబంధించిన మరిన్ని విషయాలను షేర్ చేయడం కోసం మేకర్స్ రెడీగా ఉన్నారు. ఇలాంటి సమయంలో అకౌంట్ సస్పెండ్ కావడం పట్ల అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో పెద్ద సినిమాలకు సంబంధించిన ఏ ఒక్క ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ సస్పెండ్ అయిన దాఖలాలు లేవు. కంటెంట్ విషయంలో అభ్యంతరం వల్లే అకౌంట్ సస్పెండ్ అయ్యి ఉంటే మాత్రం అది కచ్చితంగా రాజమౌళి టీం పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని సోషల్ మీడియాలో కొందరు మాట్లాడుకుంటున్నారు. వారణాసికి సంబంధించిన కీలక కంటెంట్ ఇప్పటి వరకు బయటకు రాలేదు. అయిన కంటెట్ పై అభ్యంతరం ఎలా ఉంటుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. నెట్టింట కొత్త చర్చ! పాన్ ఇండియా మూవీ వారణాసి రిలీజ్ డేట్... టెక్నికల్ ఇష్యూ కారణంగా ఇన్‌స్టా పేజ్ సస్పెండ్ అయ్యిందే తప్ప కంటెంట్ విషయంలో జరిగిన తప్పు వల్ల అయ్యి ఉండదని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. జక్కన్న టీం కి ఉన్న నెట్వర్క్ కారణంగా కచ్చితంగా ఇన్‌స్టాగ్రామ్‌లో తిరిగి వారణాసి అఫిషియల్ పేజ్ కనిపించే అవకాశం ఉందని, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు అంటున్నారు. మొత్తానికి వారణాసి టీం అధికారికంగా రన్ చేస్తున్న ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ సస్పెండ్ కావడం అనేది కన్ఫర్మ్. ఈ విషయమై జక్కన్న, ఆయన టీం ఎలా స్పందిస్తారు అనేది చూడాలి. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విరోష్ మహేష్ బాబు, ప్రియాంక చోప్రా ముఖ్య పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో రామాయణం కథ అంతర్లీనంగా ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. అయితే జక్కన్న నుంచి ఇప్పటి వరకు ఆ విషయమై ఎలాంటి క్లారిటీ రాలేదు. సినిమా ఎలా ఉండబోతుంది అనే విషయమై చిన్న హింట్ కూడా మేకర్స్ లీక్ చేయడం లేదు. వారణాసి సినిమాను అన్ని అనుకున్నట్లుగా జరిగితే 2027, ఏప్రిల్ 7న విడుదల చేయబోతున్నారు. జక్కన్న సినిమాల్లో ఏ ఒక్కటి అనుకున్న సమయంకు విడుదల కాలేదు. కనుక వారణాసి సినిమా సైతం వచ్చే ఏడాది చివరి వరకు వాయిదా పడుతూ వచ్చే అవకాశాలు ఉన్నాయని కొందరు అంటున్నారు. ఈ సారి ఆ సెంటిమెంట్ బ్రేక్ చేస్తాడేమో చూడాలి.

## రిస్క్ చేస్తూనే ఫుల్ సపోర్ట్..

# విక్రమ్ కు కలిసొస్తుందా?

విలక్షణ నటుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న విక్రమ్, దర్శకుడు ఆనంద్ శంకర్ తో రీసెంట్ గా చియాన్ 63 ప్రాజెక్ట్ స్టార్ట్ చేశారు.



ఒకప్పుడు స్టార్ హీరోల రెమ్యూనరేషన్లే సినిమాల బడ్జెట్ లో ఎక్కువ శాతం! సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా హీరోలకు ఫిక్స్ చేసుకున్న రెమ్యునరేషన్ మాత్రం అందేది. కానీ ఇప్పుడు పరిస్థితులు మెల్లమెల్లగా మారుతున్నాయి. సినిమాల రిజల్ట్స్ ఎవరూ గెస్ చేయలేకపోతున్న వేళ.. స్టార్ హీరోలు నిర్మాతల పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారు. అలాంటి హీరోల లిస్ట్ లో తాజాగా చియాన్ విక్రమ్ పేరు కూడా చేరింది. విలక్షణ నటుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న విక్రమ్, దర్శకుడు ఆనంద్ శంకర్ తో రీసెంట్ గా చియాన్ 63 ప్రాజెక్ట్ స్టార్ట్ చేశారు. సత్య జ్యోతి ఫిలింస్ నిర్మిస్తున్న ఆ యాక్షన్ ఎంటర్టైనర్ షూటింగ్ ఇటీవల మొదలైంది. అయితే ఆ సినిమా విషయంలో కథతో పాటు బిజినెస్ పరంగా విక్రమ్ తీసుకున్న నిర్ణయం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవలి కాలంలో విక్రమ్ నటించిన కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాయి. నటుడిగా ఆయనకు ఉన్న ఇమేజ్, అభిమానుల్లో ఉన్న ఫేమ్ మాత్రం తగ్గకపోయినా, మార్కెట్ పరంగా ఎదురైన సవాళ్లు మాత్రం వాస్తవం. అలాంటి పరిస్థితుల్లో నిర్మాతలపై భారం పడకుండా ఉండేందుకు విక్రమ్ ప్రాఫిట్ షేరింగ్ విధానాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఆ విధానంలో భాగంగా ఆయన ముందు తక్కువ పారితోషికం తీసుకుని, మిగిలిన దాన్ని సినిమా రిజల్ట్ పై ఆధారపడి పొందనున్నారు. నాన్ థియేట్రికల్ డీల్స్, విడుదల తర్వాత వచ్చే లాభాల్లో వాటా రూపంలో అందుకోనున్నారని సమాచారం. సినిమా విజయవంతమైతే ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. రిజల్ట్ ఆశించినట్లు లేకపోతే ఆదాయం కూడా తగ్గుతుంది. అంటే నిర్మాతలతో పాటు రిస్క్ కూడా పంచుకునేందుకు విక్రమ్ సిద్ధమయ్యారన్న మాట. దీంతో ఇప్పుడు ఇలాంటి ఆలోచనను పాజిటివ్ ఎలిమెంట్ గా చూస్తున్నారు. భారీ రెమ్యునరేషన్ కారణంగా నిర్మాతలు ఎదుర్కొంటున్న ఒత్తిడిని తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో స్టార్ హీరోలు కూడా సినిమా విజయంపై పూర్తి బాధ్యత తీసుకుంటున్నారనే చెబుతోంది. ఇక విక్రమ్- ఆనంద్ శంకర్ కాంబినేషన్ కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. గతంలో వీరి కలయికలో వచ్చిన ఇంకొక్కడు మూవీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. చాలా ఏళ్ల తర్వాత ఆ కాంబో మళ్లీ రిపీట్ అవుతుండటంతో కొత్త సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈసారి మరింత పవర్ ఫుల్ యాక్షన్ కథను ఆనంద్ శంకర్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ వీడియోలో విక్రమ్ ను డేంజరెస్ కుక్ రోల్ లో పరిచయం చేసిన తీరు ఆసక్తిని పెంచింది సాధారణ వ్యక్తిలా కనిపించే పాత్ర వెనుక మరో యాంగిల్ దాగి ఉందనే సిగ్నల్స్ కనిపించాయి. విక్రమ్ మరోసారి సరికొత్త మేకోవర్ తో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సంతోష్ నారాయణన్ మ్యూజిక్, ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫీ, రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ సినిమాకు ఎక్స్ ట్రా అసెట్స్ గా మారనున్నాయి. అయితే పాత్రల విషయంలో రిస్క్ చేయడానికి ఎప్పుడూ వెనుకాడని విక్రమ్.. ఇప్పుడు బిజినెస్ పరంగా కూడా అదే ధైర్యాన్ని చూపిస్తున్నారు. నిర్మాతలకు ఫుల్ సపోర్ట్ ఇస్తూనే, సినిమా సక్సెస్ తన విజయంగా మార్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు. మరి కొత్త ప్లాన్ విక్రమ్ కు స్ట్రాంగ్ కమ్ బ్యాక్ అందిస్తుందో లేదో చూడాలి.